REGD. NO. M. 3152

21-8-53 శుక్రవారం

ESTD: 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 34 |
|---|---|---|

## పర్షియా రాజకీయ కల్లోలం

—:(o):—

వారం రోజులు క్రితం ప్రధాని మొసాదిక్ పర్షియారాజు 'షా' కుట్రను భగ్నంజేసి అధికారాన్ని నిల్పుకొన్నాడు. రాజు రోముకు పలాయన మంత్రం పఠించాడు. కాని 19 తేది షా అనుచరులు ప్రభుత్వాన్ని కూలదోసి, మొసాదిక్‌ను నిర్బంధించారు. రాజు రోంనుండి మనోవేగంతో పరుగెత్తుతున్నాడు. ఈ కల్లోలంలో అమెరికా అదృశ్య హస్తం పనిజేసింది. దీని విష పరిణామాలు ముందుగాని గోచరంగావు.

## సుస్థిర ప్రభుత్వస్థాపనకు అన్నిపార్టీల కలయికకు రాయలసీమ శ్రేయస్సుకు

### శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, చెంచురామానాయుడు గారల ప్రకటన

నెల్లూరు మునిసిపల్ ఛేర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, మాజీజిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ ఎస్. చెంచురామానాయుడు గారలు ఈ క్రింది ప్రకటన గావిస్తున్నారు:—

# శ్రీ సంజీవరెడ్డిగారిని శాసనసభ కెన్నుకోవలెను

## కాళహస్తి ఓటర్లకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తి

“ఆంధ్రుల స్వప్నము సిద్ధిస్తున్నది. రాష్ట్రం మరికొలది రోజులలో ఏర్పడబోతున్నది. ఐక్యమత్యంతో సుస్థిరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వము ఏర్పాటుచేసి, ప్రజల ఆశయములను, అభిలాషలను తీర్చగలిగిన సమయము వచ్చినది. ప్రజాస్వామిక పార్టీలు ఏకమైనగాని ప్రస్తుతము ప్రభుత్వము ఏర్పరుచుకొనజాలవు.

“ఆర్థిక సమస్యలు, గోదావరి విపత్తు, రాజధాని తగాదాలు - ఇటివన్నియును శాంతిముగా పరిష్కరించుకోనవలయున్నది.

“ఈ పరిస్థితులలో కాళహస్తి ఉపఎన్నికలో శ్రీ సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వమును బలపరచి సుస్థిరమార్గము ఏర్పాటగుటకు తోడ్పడవలసి యున్నది.

“ఆంధ్రరాష్ట్ర విషయములో 18 మాసాల పాటు కేంద్రములో శ్రీ సంజీవరెడ్డిగారు రాయబారములు జరిపియున్నారు. ఆంధ్ర శాసనసభ్యులు వారిని ఏకగ్రీవంగా నాయకుడుగా ఎన్నుకొనియున్నారు. అట్టివారు యీ ఉపఎన్నికలో గెలవడం ముందు జరుగవలసిన కార్యక్రమాలకు అత్యంత అవసరం.

“రాష్ట్రాభ్యుదయంనుంచి, కేంద్రప్రభుత్వ సహాయ దృష్టిపొందించుటలో సంజీవరెడ్డిగారు ఎక్కువ ఉపకరించగలరు. కేంద్ర సహాయము లేనిదే రాష్ట్రము సర్వతోముఖంగా అభివృద్ధి చెందలేదు. అందువల్ల సంజీవరెడ్డిగారి గెలుపు చాల అవసరమైయున్నది.

“రాయలసీమ విషయములో సంజీవరెడ్డి గారు చూపుతున్న అభిమానము అందరికీ విదితమే. అట్టివారిని కాళహస్తి ప్రజలెన్నుకొన్న వారి పనుల విషయములో సంజీవరెడ్డిగారు శ్రద్ధ, బాధ్యతవహించి నెరవేర్చుటకు అవకాశ ముంటుంది. ఈ కారణంవల్లగూడా కాళహస్తి ప్రజలు సంజీవరెడ్డిగారి నెన్నుకోవడం ఉచితము, వివేకము, రాజనీతిజ్ఞతగూడా.

“★ సంజీవరెడ్డిగారికిచ్చు ప్రతిఓటు, ఆంధ్రరాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వస్థాపన కిచ్చిన ఓటయగును.

“★★ సంజీవరెడ్డిగారికిచ్చు ప్రతి ఓటు అన్నిపార్టీల కలయికకు సోపానమగును

“★★★ సంజీవరెడ్డిగారికిచ్చు ప్రతి ఓటు రాయలసీమ శ్రేయస్సుకిచ్చు ఓటయగును.

“అన్ని విషయములు ఆలోచించి, వారి అభ్యర్థిత్వమును బలపరచవలెను. అన్ని ప్రజాస్వామిక పార్టీలు బలపరచడం ఉచితమని నా విజ్ఞప్తి.

“సంజీవరెడ్డిగారు ఆ జిల్లావారు కాదనేది చాలస్వల్పవిషయము. తమకు ఎవరు సరైన ప్రతినిధిగా వుంటారనేది ఆలోచించాలి గాని, అతను ఏప్రాంతానికి చెందినవాడనేది కాదు. కావున కాళహస్తిఓటర్లు విశాలదృక్పథముతో, ఉదారభావముతో సంజీవరెడ్డిగారిని బలపరచుదురు గాక!



శ్రీ నీలం సంజీవరెడ్డి

“సంజీవరెడ్డిగారు ఎన్నికైతే ప్రజాసోషలిస్టుపార్టీ, లోక్‌పార్టీ, కాంగ్రెస్‌మధ్య సమైక్యత సాధించగలడని ఆశించవచ్చును.”

“ఆంధ్రరాష్ట్రం అవతరించనున్న యీ సమయంలో శ్రీ నీలం సంజీవరెడ్డిగారివంటి నాయకుడు శాసనసభకు రావలసిన అవసరం ఎంతో వున్నది.

“ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ సంజీవరెడ్డిగారు ఎంత గణనీయమైన సేవ చేస్తున్నది అందరికీ తెలిసినదే. రాష్ట్రనిర్మాణంలో వారు అతి ప్రధానమైనపాత్ర నిర్వహించవలసి యున్నది. ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనకు ఎంతో కృషి చేస్తున్నారు. ప్రకాశంపంతులు గారు ప్రజాస్వామ్య పార్టీలతో సహకరించడం కేవలం సంజీవరెడ్డిగారి కృషి, చాకచక్యమంటే అతిశయోక్తి గాదు. అలాంటివ్యక్తి యీనాడు కాళహస్తిలో పోటీచేయడం మన అదృష్టం. కాళహస్తి ఓటర్లు వారి నెన్నుకొని ఆంధ్రరాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వస్థాపనకు తోడ్పడవలసి వున్నది.

“సంజీవరెడ్డిగారిని శాసనసభకు తెచ్చుకో వలసిన అవసరం మరొకటికూడా వున్నది. భారతప్రభుత్వంలో, ప్రధాని నెహ్రూగారికూడా సంజీవరెడ్డిగారికున్న పలుకుబడి, ఆంధ్రదేశంలో మరొకరికిలేదు. ప్రత్యేకంగా

● తరువాయి 6 వ పేజీలో

శ్రావ్యమగు సంగీతము -- శ్రేష్ఠమగు వస్త్రధారణ

ఆనందించుటకు రెండు మార్గములు

సంగీతము వాయులీనము వస్త్రములు మావద్ద లభించును

సమస్త రకములు — సరసమైన ధరలు

విచ్చేసిన — మీకే తెలియును

రాయవరపు శంకరయ్య & సన్స్, ట్రంకురోడ్డు-నెల్లూరు

